# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 30 నవంబర్ 2025 | ■ 10 పేజీలు




3

## జిల్లాలో అధ్యయనం, పరిశీలనకు అపారమైన అవకాశాలు

■ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ■ జిల్లాలో సివిల్ సర్వీసెస్ అధికారుల పర్యటన పూర్తి



# జన్నారం కాంగ్రెస్‌కు కొత్త ఊపిరి..!



### కాంగ్రెస్‌లో చేరిన ప్రముఖ వ్యాపార వేత్త మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్

■ ప్రభాత సమాచారం, జన్నారం

(ప్రభాత సమాచారం జన్నారం)

ప్రముఖ వ్యాపార వేత్త జన్నారం మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ అయన సహచరుడు పొనకల్ మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ జక్కుల భూమేష్ శనివారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారిని సాద రంగా పార్టీ లోకి ఆహ్వానించి కాంగ్రెస్ కండువాలు కప్పారు. వారి చేరిక కాంగ్రెస్ పార్టీ కి కొత్త ఊపిరి పోయగా బిఆర్ఎస్ పార్టీ కి తీరని నష్టం వాటిల్లింది.ఎర్ర చంద్ర శేఖర్ బిఆర్ఎస్ పార్టీలో కీలక నేతగా ఉన్నారు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ తరపున జడ్పీటీసీ ఎన్నికయ్యారు. సామాజిక దృక్పధం కలిగిన చంద్రశేఖర్ వృత్తి రీత్యా వ్యాపార వేత్త. వ్యాపారంతో పాటు సామాజిక కార్యక్రమాల్లో ముందుంటారు. మండలంలో గట్టి పట్టు ఉన్న చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ లో చేరడం తొ పార్టీ క్షేత్ర స్థాయిలో మరింత బలం పుంజుకొనే అవకాశాలు ఉన్నాయనే చర్చ జరుగుతుంది.పొనకల్ మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ జక్కుల భూమేష్,కలమడుగు మాజీ సర్పంచ్ బొంతల మల్లేష్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం కాంగ్రెస్ పార్టీ కి బలం చేకూరింది. పంచాయతీ ఎన్నికల పర్వం కొనసాగుతున్న తరుణం లో బిఆర్ఎస్ కు చెందిన సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరడంతొ బిఆర్ఎస్ కు కోలుకోలేని దెబ్బ తగిలింది.





2

## సత్వరమే పెండింగ్ కేసులను పరిష్కరించాలి

■ అధికారుల సమష్టి కృషితో బాధితులకు సత్వర న్యాయం అందించాలి

■ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు

సత్వరమే పెండింగ్ కేసులను పరిష్కరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు సూచించారు. శనివారం జిల్లా కోర్టులో కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఇతర న్యాయమూర్తులు, పోలీసు, ఎక్సైజ్, జైలు అధికారులతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. త్వరితగతిన పెం డింగ్ కేసులను పరిష్కరించి బాధితులకు న్యాయం అంది స్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా దీర్ఘకాలంలో పెండింగ్‌లో ఉన్న కేసులతో పాటు పోక్సో, మాదకద్రవ్యాల కేసులకు ప్రా ధాన్యత ఇచ్చి పరిష్కరించాలని ప్రభాకర్ రావు అధికారులకు సూచించారు. అధికారులు సమష్టి కృషితో బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఆయన సూచించారు.

## మాడవి తుకారంను ఆదర్శంగా తీసుకోవాలి

■ ఖానాపూర్ నియోజవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ■ ఘనంగా మాడవి తుకారం వర్ధంతి



2

దివంగత మాడవి తుకారాంను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం మండలంలోని లక్షెట్టిపేట, ఎక్స్ రోడ్డులలో మాడవి తుకారాం వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎక్స్ రోడ్డులో గల మాడవి తుకారాం విగ్రహానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆయన కుటుంబ సభ్యులు, ఆదివాసీ నాయకులు, వర్ధంతి నిర్వహణ కమిటీ సభ్యులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. మాడవి తుకారాం ఆదివాసీ సమాజంలో జన్మించి ఐఏఎస్ స్థాయికి చేరిన గొప్ప మేధావని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కొనియాడాడు.



## డీసీసీ అధ్యక్షుడు వెడ్మ బొజ్జు పటేల్‌కు సన్మానం

నూతన డీసీసీ అధ్యక్షులుగా ఎన్నికైన ఖానాపూర్ ఎమ్మె ల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటస్వామి, జిల్లా అధ్యక్షులు రంజిత్, బాధిత కుటుంబ సభ్యులు బోర శ్రీనివాస్, శ్రీధర్, గంగాధర్‌లు పాల్గొన్నారు.

## 'పోలీసు అక్క' కార్యక్రమానికి విశేష స్పందన

■ బాలికలు, మహిళలకు అండగా పోలీసు అక్క

■ ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

## కౌటాల జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడి సస్పెండ్

సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన వరంగల్ ఆర్జెడీ

# సత్వరమే పెండింగ్ కేసులను పరిష్కరించాలి




- అన్ని శాఖల అధికారుల సమష్టి కృషితో బాధితులకు సత్వర న్యాయం అందించాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు
- కేసుల పరిష్కారానికి యంత్రాంగం సహకారం
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





**ఆదిలాబాద్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**
సత్వరమే పెండింగ్ కేసులను పరిష్కరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు సూచించారు. శనివారం జిల్లా కోర్టులో కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఇతర న్యాయమూర్తులు, పోలీసు, ఎక్సైజ్, జైలు అధికారులతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. త్వరితగతిన పెండింగ్ కేసులను పరిష్కరించి బాధితులకు న్యాయం అందిస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా దీర్ఘకాలంలో పెండింగ్‌లో ఉన్న కేసులతో పాటు పోక్సో, మాదకద్రవ్యాల కేసులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని ప్రభాకర్ రావు అధికారులకు సూచించారు. అధికారులు సమష్టి కృషితో బాధితులకు సత్వర న్యాయం అందించాలని అన్నారు. ముఖ్యంగా దీర్ఘకాలికంగా పెండింగ్ కేసులను, ఫోక్సో, గంజాయి వంటి కేసులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలన్నారు. జిల్లా కోర్టులోని వివిధ విభాగాల్లో అక్టోబర్ మాసాంతానికి 7310 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, 98 కేసులు దీర్ఘకాలికంగా పెండింగ్ ఉన్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 18 భూ సేకరణ కేసుల 66 లక్షల రూపాయలకు సంబంధించిన వివరాలను సీసీఎల్ఏ నుండి ఇరిగేషన్, ఆర్థిక శాఖకు పంపించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఏజెన్సీ ఏరియాలో సివిల్ సూట్స్ కేసులను శనివారం విచారణ జరపడం జరుగుతుందని, పాత ఏజెన్సీ కేసులను ఆర్డీవో, సబ్ కలెక్టర్ పరిధిలో విచారణకు పంపడం జరుగుతుందని, ఇది ఒక ఆదిలాబాద్ జిల్లాకి పరిమితం ఉందన్నారు. జైలు, అబ్కారీ, డ్రగ్‌లకు సంబంధించి లోక్ అదాలత్ పెండింగ్ కెసులను పర్యవేక్షిస్తూ, వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ద్వారా సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం ఇటీవల జల్ సంచాయి జన్ బాగిదరి విభాగంలో రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షాను జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తులు, ఎస్పీ, అధికారులు కలెక్టర్‌ను సన్మానించారు. ఈ సమావేశం లో న్యాయమూర్తులు వివేక్ కుమార్, లక్ష్మి కుమారి, రాజ్య లక్ష్మి, డి.హుస్సేన్, మౌనిక, పోలీస్, జైలు, అబ్కారీ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలి

## ఆదిలాబాద్ అదనపు కలెక్టర్ శ్యామల దేవి




**ఆదిలాబాద్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**
ప్రతీ ఒక్కరు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. శనివారం సంజయ్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల రిజర్వ్ పోలీస్ లైన్ లో పౌర హక్కుల రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగు డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి అదనపు కలెక్టర్, అధికారులు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. అన్ని వర్గాల వారికీ రాజ్యాంగం ద్వారానే హక్కు రావడం జరిగిందన్నారు. చదువుతో గౌరవం లభిస్తుందని, ప్రతి ఒక్కరు మంచిగా చదువుకోవాలని అన్నారు. విద్యార్థి దశనుండే మంచి అలవాట్లు అరవర్చుకోవాలని, ఆడపిల్లలకు పరిమితులు విధించకుండా తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. సమాజంలో మద్యం, మత్తు పదార్థాలకు అలవాటు పడి చెడిపోతున్నారని, జిల్లా యంత్రాంగం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని అన్నారు. అందరు చట్టాన్ని గౌరవించాలని, సేవాభావం కలిగి ఉండాలని, మనం చేసిన మంచి పనులతో సమాజంలో చిరస్థాయిగా నిలవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థులకు విదేశీ విద్య నిధి క్రింద ప్రభుత్వం 20 లక్షల రూపాయలు అందించడం జరుగుతున్నదని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి సునీత, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, అర్బన్ తహసీల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సామజిక కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## మాడవి తుకారాంను
# ఆదర్శంగా తీసుకోవాలి
## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**
దివంగత మాడవి తుకారాంను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం మండలంలోని లక్షెట్టిపేట, ఎక్స్ రోడ్డులలో మాడవి తుకారాం వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎక్స్ రోడ్డులో గల మాడవి తుకారాం విగ్రహానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆయన కుటుంబ సభ్యులు, ఆదివాసీ నాయకులు, వర్ధంతి నిర్వహణ కమిటీ సభ్యులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. మాడవి తుకారాం ఆదివాసీ సమాజంలో జన్మించి ఐఏఎస్ స్థాయికి చేరుకున్న గొప్ప మేధావి అని కొనియాడాడు. ఆనాడు ఎలాంటి సౌకర్యాలు లేని సమయంలో ఉన్నత స్థాయిలో ఉంటే, నేడు చదువులో రాణించే విద్యార్థుల కోసం అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఆదివాసీ సమాజంలోనీ విద్యార్థులు ఈయనను ఆదర్శంగా తీసుకొని ఐఏఎస్, ఐపీఎస్, ఉన్నతమైన పదవుల్లో ఉండాలని ఆకాక్షించారు. వర్ధంతి వేడుకలకు కాంగ్రెస్ టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ ఆత్రం సుగుణక్క విగ్రహానికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు, మేధావులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి రద్దు

**ఆసిఫాబాద్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**
పంచాయతీ ఎన్నికల దృష్ట్యా ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి నిర్వహించే వివరాలను తెలియజేయడం జరుగుతుందని, ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.



## ఆత్మస్థైర్యంతో ముందుకు వెళితే
# అనుకున్న లక్ష్యం సాధ్యమే
## ఐరన్ మ్యాన్ డాక్టర్ బీఎల్. నరసింహారెడ్డి



**నిర్మల్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే అన్ని సాధ్యమవుతాయని ప్రముఖ న్యూరో వైద్యుడు, ప్రపంచస్థాయి ఐరన్ మ్యాన్ అవార్డు గ్రహీత డాక్టర్ బీ.ఎల్. నరసింహారెడ్డి అభిప్రాయపడ్డారు. శనివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని దీక్ష జూనియర్ కళాశాల విద్యార్థులకు పరీక్షలను ఎలా ఎదుర్కోవాలి..? భవిష్యత్‌కు బాటలు ఎలా వేసుకోవాలనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పక్కవారితో చదువులతోపాటు వ్యక్తిత్వ వికాసంపై అంచనా వేసుకోవద్దని, అందరూ సమానమేనన్న ఆలోచనతో చదువుకోవాలని సూచించారు. ఆత్మస్థైర్యంతో చదివే విద్యార్థులకు ఫలితాలు వాటంతట అదే వస్తాయన్నారు. ఇన్స్పిరేషనల్, మోటివేషనల్ ఆలోచనలు విద్యార్థులు విని వదిలి వేస్తారని, ఆచరణలో పెడితే కచ్చితంగా సక్సెస్ అవుతారన్నారు. గొప్పవారీ జీవితాలను ఆదర్శంగా తీసుకొని శ్రమను నమ్ముకోవాలని, ఫలితాలు వాటంత అవే వస్తాయని అభిప్రాయపడ్డారు. పరీక్షల సమయంలో ఒత్తిడి లేకుండా ఏకాగ్రత పెంచుకోవాలని సూచించారు. ఇందుకు మెడిటేషన్ యోగ శారీరక వ్యాయామం వంటి అంశాలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి డీఎడ్ పరీక్షలు

**నిర్మల్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**
సోమవారం డిసెంబర్ 1 నుండి బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో డీఎడ్ మొదటి సంవత్సరం పరీక్షలు నిర్వహిస్తున్నట్లు నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న తెలిపారు. ఈ పరీక్షల కోసం నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కస్బా యందు పరీక్ష కేంద్రాన్ని ఏర్పరచినట్టు వెల్లడించారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షలు నిర్వ హించబడతాయని ఆలస్యమైతే అనుమతించేది లేదని స్పష్టం చేశారు. ఈ పరీక్ష నిర్వహణకుగాను చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్, సిట్టింగ్ స్క్వాడ్‌లతో పాటు ఇన్విజిలెటర్లను నియమించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని వెల్లడించారు. పరీక్ష నిర్వ హణ సమయంలో పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, సమీపంలోని జిరాక్స్ సెంటర్లన్నీ మూసి వేయ బడి ఉంటాయని తెలిపారు. సీసీటీవీ పోలీస్ బందోబస్తు మధ్య ఈ పరీక్షలు జరగనున్నాయని వెల్లడించారు.



# సాయుధ పోలీస్ దళాన్ని సందర్శించిన ఎస్పీ

**ఆసిఫాబాద్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**
జిల్లా సాయుధ పోలీస్ దళాన్ని జిల్లా ఎస్పీ నితికా పంత్ సందర్శించి, పలు విభాగాలను సమీక్షించారు. హెడ్ క్వార్టర్స్ ఆవరణలోని బెల్ ఆఫ్ ఆర్మ్స్, ఆర్మ్మరర్ వర్క్‌షాప్, అమ్యూనిషన్ డంప్, వివిధ స్టోర్స్, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయం, హెూం గార్డ్స్ ఆఫీస్, స్పెషల్ పార్టీ ఆఫీస్, తదితర విభాగాలను పరిశీలించారు. ఆయుధాల భద్రతా ప్రమాణాలు అడిగి తెలుసుకున్నారు.



# ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి

- ఎన్నికల నియమావళిని అమలు చేయాలి
- ప్రజలను ప్రలోభ పెట్టే అంశాలపై ప్రత్యేక దృష్టి
- ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ నం.08736- 250501 ఏర్పాటు
- మంచిర్యాల ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు-2025 నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్ (టి.జి.ఆర్.ఎ.సి.) సంచాలకులు, అదనపు జనరల్ సంచాలకులు, ఎన్నికల సాధారణ పరిశీలకులు పి. మనోహర్, ఎన్నికల ఖర్చుల పరిశీలకులు ఈ.రాజేశ్వర్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావులతో కలిసి నోడల్ అధికారులు, సహాయ ఖర్చుల పరిశీలకులు, ప్రత్యేక బృందాల అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరుగుతున్న ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్ సర్వేయలెన్స్ బృందం, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేసి ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది నియమించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ప్రజలను ప్రలోభ పెట్టే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అభ్యర్థుల ప్రచారంలో వినియోగించే ప్రతి అంశాన్ని ఎన్నికల సంఘం జారీ చేసిన ధరల పట్టికను అనుసరించి లెక్కించాలని తెలిపారు. 5 వేల జనాభా కంటే అధికంగా ఉన్న సర్పంచ్ స్థానానికి 2 లక్షల 50వేల రూపాయలు, 5 వేల జనాభా కంటే తక్కువగా ఉంటే 1 లక్ష 50 వేల రూపాయలను, వార్డు సభ్యుల స్థానానికి 5 వేల జనాభా కంటే ఎక్కువగా ఉంటే 50వేల రూపాయలు, 5 వేల జనాభా కంటే తక్కువగా ఉంటే 30 వేల రూపాయలను ప్రచార వ్యయ పరిమితి విధించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు బ్యాంకు ఖాతా కలిగి ఉన్నట్లయితే సదరు శాఖలో నూతన కరెంట్ ఖాతాను తెరిచి వినియోగించుకోవచ్చని, ఇతర బ్యాంకు శాఖలలో అయితే నూతన ఖాతా తెరిచి వినియోగించాలని తెలిపారు. ఎన్నికల సంఘం జారీ చేసిన నిర్దిష్ట నమూనాలో అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల వివరాలు ప్రతి రోజు నమోదు చేయాలని, సహాయ ఖర్చుల పరిశీలకులు ఖర్చుల వివరాలను పరిశీలించాలని తెలిపారు. పంచాయతీ ఎన్నికలకు అధికారులు, సంఖ్య ఎక్కువగా అవసరం ఉంటుందని, అసెంబ్లీ ఎన్నికలకు సమానంగా ఎన్నికల నిర్వహణ జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసేంత వరకు జిల్లాలోని బెల్ట్ షాపులను మూసి ఉంచాలని, అభ్యర్థుల ప్రచార అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ నం.08736- 250501 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ఖర్చుల పరిశీలకులు, నోడల్ అధికారులు, ప్రత్యేక బృందాల అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.



# జిల్లాలో అధ్యయనం, పరిశీలనకు అపారమైన అవకాశాలు



- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- జిల్లాలో సివిల్ సర్వీసెస్ అధికారుల పర్యటన పూర్తి

**ఆదిలాబాద్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ జిల్లాలో అధ్యయనం, పరిశీలనకు అపారమైన అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ శిక్షణలో భాగంగా జిల్లా పర్యటన పూర్తి చేసుకున్న ఐఆర్ఎస్, ఐఎస్ఎస్, ఐఆర్ఎంఎస్, ఐపీఓఎస్, ఐడిఎఎస్, ఐఇఎస్ అధికారుల బృందానికి నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు సమర్థవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. శిక్షణలో భాగంగా నిర్వహించిన పర్యటనలో విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, మునిసిపల్, పంచాయతీ రాజ్ సహా ప్రతి శాఖకు సంబంధించిన అంశాలను అధ్యయనం చేయడం భవిష్యత్ ప్రణాళికలు, పరిపాలనా నిర్ణయాల్లో మేలైన అవగాహనను కల్పిస్తుందని పేర్కొన్నారు. శిక్షణలో పాల్గొన్న అధికారులందరికీ 'ఆల్ ది బెస్ట్' తెలిపారు. అంతకుముందు శిక్షణలో పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ, పర్యటనలో అధ్యయనం చేసిన అంశాలను, జిల్లాలోని వివిధ రంగాల పనితీరును ఆసక్తిగా గమనించామని తెలిపారు. జిల్లా యంత్రాంగం అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, కో-ఆర్డినేటర్ స్వామి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 'పోలీసు అక్క' కార్యక్రమానికి విశేష స్పందన







- బాలికలు, మహిళలకు అండగా పోలీసు అక్క
- పోలీసు అక్కపై విద్యార్థులకు అవగాహన
- సోషల్ మీడియా వేధింపులపై ప్రత్యేక శ్రద్ధ..
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)** జిల్లాలో పోలీసు అక్కలు మహిళలకు, బాలికలకు తోబుట్టువులుగా మారి వారి సమస్యలకు పరిష్కారం చూపించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల వద్ద నుండి విశేష స్పందన లభిస్తుందని, విద్యార్థుల స్వయంగా పోలీసు అక్కలకు తమ సమస్యలను తెలియజేయడం వల్ల వారికి తగ్గ పరిష్కారాన్ని చూపించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న 19 పోలీసు అక్క సిబ్బందిచే మరియు షీ టీం బృందంచే జిల్లా ఎస్పీ ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల కళాశాల నందు సందర్శించి పోలీసు అక్క కార్యక్రమాన్ని నిర్వహించి బాలికలకు అండగా, ధైర్యంగా నిలవాలని వారి కుటుంబ సభ్యులుగా తయారవ్వాలని సూచించారు. బాలికలకు పాఠశాలలో, ఇంటి దారి మధ్యలో ఎలాంటి సమస్యలున్న పోలీసుల దృష్టికి తీసుకువచ్చి దానిని పరిష్కరించే దిశగా చర్యలను తీసుకునే విధంగా కృషి చేయాలన్నారు. ఎలాంటి వేధింపులైన, చిన్న సమస్యలైనా విద్యార్థులు మీ దృష్టికి తీసుకు వచ్చే విధంగా ప్రతి ఒక్కరు వారితో మమేకం అవ్వాలన్నారు. పోలీసు అక్క కార్యక్రమం ప్రారంభమై 25 రోజులు కాగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అక్కకై ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిఉన్న 19 మంది మహిళా పోలీసు సిబ్బంది ద్వారా 173 పాఠశాలలను సందర్శించడం జరిగిందని వీటి ద్వారా దాదాపు 5330 విద్యార్థినిలకు పోలీసు అక్క ద్వారా భరోసాను కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ 25 రోజులలో జిల్లావ్యాప్తంగా 31 గ్రామాలను అదనంగా సందర్శించి మహిళలతో షీ టీం సహకారంతో సంప్రదించడం జరిగిందన్నారు. పోలీసు అక్క ద్వారా దాదాపు 27 కౌన్సిలింగ్ కార్యక్రమాలు, 18 ఈ పెట్టి కేసులను నమోదు చేసి ఆకతాయిల ఆగడాలను అడ్డుకోవడం జరిగిందన్నారు. ఇకముందు మహిళల వేధింపులు జరగకుండా పోలీసు అక్క షీ టీం బృందాలు జిల్లాలో అందుబాటులో ఉంటాయని, ఆదిలాబాద్ షీ టీం బృందాన్ని సంప్రదించడానికి 8712659953 నంబర్ను సంప్రదించాలని తెలిపారు. విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాక్ టచ్, ఫోక్సు, సోషల్ మీడియా క్రైమ్స్‌లపై అవగాహన కల్పించాలన్నారు.



# భీమన్న గుట్ట సమస్యను పరిష్కరించేందుకు చర్యలు

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)** పట్టణంలోని భీమన్న గుట్ట భూముల సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హామీ ఇచ్చారు. శనివారం కలెక్టర్‌లోని నిర్మల్ ముదిరాజ్ సంఘ బృందం సభ్యులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ విషయమై ఇప్పటికే ప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలను రాగానే, ఆ ఆదేశాలను అనుసరించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఎవరు ఈ విషయంపై ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని అన్నారు. చేపట్టిన ఆందోళనలు విరమించాలని కోరారు. సమావేశంలో ముదిరాజ్ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాటకారి సాయన్న, జిల్లా అధ్యక్షులు గణేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి, యువజన సంఘ అధ్యక్షులు రాజేష్, ప్రధాన కార్యదర్శి చరణ్, ఉపాధ్యక్షులు అర్జున్ రాజ్ పాల్గొన్నారు.

**కలెక్టర్ ఆదేశానుసారం దీక్ష విరమింపజేసిన ఆర్డీఓ**

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు, భీమన్న గుట్ట సమస్య పరిష్కారం కొరకు గత ఐదు రోజులుగా ఆందోళన చేస్తున్న వారితో ఆర్డీవో రత్నకళ్యాణి, నిమ్మరసాన్ని అందజేసి దీక్షను విరమింప చేశారు. తమ ఆందోళనలను అర్థం చేసుకొని, సమస్య పరిష్కారం కొరకు చొరవ తీసుకున్నందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌కు, దీక్ష విరమింప చేసిన ఆర్డీవోకు దీక్ష చేపట్టినవారు కృతజ్ఞతలు తెలియజేశారు. దీక్ష విరమింప చేసిన వారిలో ఆర్డిఓ వెంట తహసిల్దార్ రాజు ఉన్నారు.



# పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు

- నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ
- నామినేషన్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు
- ఎన్నికల నియమావళి అమలు చేయాలని ఆదేశం
- జిల్లా వ్యాప్తంగా నాలుగు చెక్‌పోస్టులు ఏర్పాటు
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





**ఆదిలాబాద్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలకు పకడ్బందీగా పోలీసు చర్యలు చేపడుతున్నట్లు, ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అధికారుల ఆదేశించారు. గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడతలో చివరి రోజు నామినేషన్ సందర్భంగా ఈరోజు ఇచ్చోడ గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న చివరి నామినేషన్ ప్రక్రియను జిల్లా ఎస్పీ పరిశీలించారు. చివరి రోజు కావడంతో భారీ ఎత్తున ప్రజలు క్యూ కట్టి తమ గ్రామ పంచాయతీల పరిధిలో తమ సత్తా చాటుకోవడానికి నామినేషన్ దాఖలు చేయడం తో, నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసి పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఇచ్చోడ గ్రామపంచాయతీ భవనంలో ఇచ్చోడ, దుబాయ్ పేట్, అడేగామా కె, అడేగామా బి గ్రామాల నామినేషన్ ప్రక్రియ జరుగుతుంది. దాని పరిశీలించి ఎలాంటి సమస్యలు రాకుండా ప్రశాంత వాతావరణంలో నామినేషన్ ప్రక్రియ పూర్తి కావాలని అధికారుల ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా నాలుగు చెక్పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని అందులో మూడు అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ లు జైనథ్ పిప్పర్ వాడ, బోథ్ ఘన్పూర్, తలమడుగు లక్ష్మీపూర్ లలో అదే విధంగా జాతీయ రహదారిపై నేరడిగొండ నందు రోల్ మామడ చెక్పోస్ట్ ద్వారా ఎన్నికలలో ప్రభావితం చేయకుండా డబ్బు, మద్యం, ఇతరత్రా సామాగ్రి తరలకుండా పర్యవేక్షించడం జరుగుతుంది. ఎన్నికల ప్రక్రియ మొదలు కావడంతో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి తగు చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికలలో సమస్యలు సృష్టించే వారిని గుర్తించి బైండోవర్ చేస్తూ కట్టడి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఇచ్చోడ ఎస్ హెచ్ ఓ సిఐ బండారి రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 2న దివ్యాంగులకు జిల్లా స్థాయి ఆటల పోటీలు

### జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్

**మంచిర్యాల, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 2వ తేదీన జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా మహిళ, శిశు , దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులకు జూనియర్స్ (18 సం.ల లోపు బాల బాలికలకు వేరువేరుగా), సీనియర్స్ (18 సం.ల నుండి 54 సం.ల వరకు మహిళలు, పురుషులకు వేరువేరుగా) విభాగాలలో ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాటల పోటీలలో పాల్గొనదలచిన దివ్యాంగులు సదరం / యు డి ఐ డి, ఆధార్ కార్డులను తీసుకొని డిసెంబర్ 2వ తేదీ ఉదయం 9 గంటలకు హాజరు కావాలని, మొదటి విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. అంధులకు రన్నింగ్, షార్ట్ పుట్, చెస్, బధిరులకు రన్నింగ్, షార్ట్ పుట్, జావెలిన్ త్రో, శారీరక దివ్యాంగులకు షార్ట్ పుట్, జావెలిన్ త్రో, క్యారమ్స్, బుద్ధి మాంద్యం దివ్యాంగులకు రన్నింగ్, షార్ట్ పుట్ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఇతర వివరాలకు జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

# పెద్దపులి దాడిలో ఆవు మృతి

## యజమానికి నష్ట పరిహారం అందజేత

**జన్నారం, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**



జన్నారం అటవీ డివిజన్ పరిధిలోని ఇందన్ పల్లి నార్త్ బీట్లో ఈనెల 26న పులి ఒక ఆవును చంపింది. స్పందించిన అటవీ అధికారులు ఆ ఆవు యజమాని కుచారి శ్రావణ్ రావు రూ.25వేల నష్టపరిహారం ప్రొసీడింగ్ కాపీని జన్నారం ఎఫ్డిఓ రామ్మోహన్ ఆదేశాల మేరకు ఇందన్ పల్లి రేంజ్ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ లక్ష్మీనారాయణ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమీపంలోని గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఒకరు, ఇద్దరు తిరుగవద్దని, పశువుల కాపరులు అడవిలోకి వెళ్లవద్దని, ప్రజలు భయభ్రాంతులకు గురికావద్దని తెలిపారు. వేట కోసం కరెంటు వైర్లు, ఉచ్చులు, ఊర్లు పెట్టితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటవీ ప్రాంతంలో ఎవరికైనా పులి కనిపిస్తే ఆ సమాచారాన్ని అటవీ అధికారులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ లు రవి ,హన్మంతరావు, ఎఫ్బిఓలు శ్రీనివాస్, తన్వీర్ పాషా బేస్ కాంప్, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## దివ్యాంగులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**

దివ్యాంగులకు అన్ని రంగాలలో ప్రోత్సాహకం అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం, సాయంత్రం పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగులకు అందరూ ప్రోత్సాహకాన్ని అందిస్తూ, సమాజంలో భాగస్వామ్యం చేయాలన్నారు. గతంలో ఎంతోమంది దివ్యాంగులు పట్టుదలతో శ్రమించి వివిధ రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని గుర్తు చేశారు. ఇటీవలి అందుల క్రికెట్ ప్రపంచ కప్ భారత జట్టు గెలుచుకుందని ఉదాహరించారు. దివ్యాంగులంతా క్రీడలను తమ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని చెప్పారు. క్రీడల వల్ల ఉల్లాసం కలుగుతుందని వివరించారు. దివ్యాంగుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. తప్పకుండా డిఆర్‌సి సమావేశాలు నిర్వహించి, సమస్యలను తెలుసుకుంటూ, తగు చర్యలు చేపడతామని తెలిపారు. దివ్యాంగులు తమ నైపుణ్యాలు పెంచుకొని, వివిధ రంగాల్లో ప్రగతి సాధించాలని సూచించారు. జెండాను ఊపడం ద్వారా దివ్యాంగుల పరుగు పందెపు పోటీలను ప్రారంభించారు. పోటీలలో పాల్గొన్న వారిని అభినందించారు. దివ్యాంగులతో కలిసి చెస్, క్యారం బోర్డు ఆడారు. ఈ కార్యక్రమంలో డీఈవో భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డీపీఆర్వో విష్ణువర్ధన్, సంక్షేమ శాఖ అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి 2వ విడత నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

## ఏర్పాట్లు చేసిన అధికారులు

**సోన్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**



గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత నామినేషన్‌లు ఆదివారం నుండి స్వీకరించనున్నారు. సోన్ మండలంలో 14 జీపీలకు గాను ఏడు నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పాక్పట్ల, లెఫ్ట్ పోచంపాడ్ (పాక్పట్ల), మాదాపూర్, గంజాల్ (మాదాపూర్), కడ్తాల్, సాకేరా (కడ్తాల్), సిద్ధిలకుంట, లోకల్ వెల్మల్, జాఫ్రాపూర్ (సిద్ధిలకుంట), న్యూవెల్మల్, సంఘంపేట్ ( న్యూవెల్మల్), న్యూబొప్పారం, కూచన్పల్లి (న్యూబొప్పారం) సోన్ జీపీలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరిస్తారు.

# రెండవ విడత నామినేషన్లపై అవగాహన కల్పించాలి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**



రెండవ విడత నామినేషన్ ప్రక్రియకు టాంటాం నిర్వహించి విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి అధికారులు ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి సంబంధిత అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రేపటి నుండి రెండో విడత పంచాయితీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో రిటర్నింగ్ అధికారులు ఫారం నంబర్ -1 నుండి 10 వరకు ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రేపటి నామినేషన్ ప్రక్రియకు ఈ రోజు నుండే గ్రామాల్లో టాంటాం తో విస్తృత ప్రచారం నిర్వహించి, ప్రజల నుండి ఎక్కువ నామినేషన్లు వచ్చే విధంగా అవగాహన కల్పించాలన్నారు. చివరి రోజు ఎక్కువ నామినేషన్లు దాఖలు అవుతున్నందున, మొదటి రోజు నుండే నామినేషన్లు వచ్చేలా చూడాలన్నారు. ఏకగ్రీవాలను ప్రోత్సహించొద్దని, భవిష్యత్తులో సమస్యలు రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు పై ఉందని, సమన్వయంతో ప్రజలకు అవగాహన కల్పించి స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక నామినేషన్లు వచ్చే విధంగా చూడాలన్నారు. స్టేజ్-1 రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ఫారంలో ప్రతి కాలం నింపేవిధంగా, అభ్యర్థి వ్యక్తిగత ధ్రువీకరణ పత్రం అభ్యర్థి సంతకంతో పాటు ప్రతిపాదకుల సంతకం ఉండే విధంగా చూసుకోవాలన్నారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా పంచాయితీ అధికారి రమేష్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల మార్గదర్శకాలను సమర్థవంతంగా అమలు చేయాలి

- ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేయాలి
- ప్రతీ నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు
- నామినేషన్ల స్వీకర కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు
- బలవంతపు ఏకగ్రీవాలు చేస్తే కఠిన చర్యలు
- మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల సిబ్బంది విధులు నిర్వర్తించాలి
- కుమ్రంభీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారి



**సిర్పూర్ (టి), నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**
2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మార్గదర్శకాలను సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లాలోని సిర్పూర్(టి) మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమానికి కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరుగుతున్న ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ సిబ్బంది సమన్వయం, ఎన్నికల సామాగ్రి పంపిణీ అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, విధులలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే ఉన్నత అధికారులను సంప్రదించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరుగుతున్న ఎన్నికల నిర్వహణ ప్రక్రియల నిర్వహణ ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ సిబ్బంది సమన్వయం, ఎన్నికల సామగ్రి పంపిణీ అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించా లని, విధులలో పారదర్శకంగా , నిష్పక్షపాతంగా వ్యవహరించాలని తెలిపారు. ఏమైనా సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే ఉన్నత అధికారులను సంప్రదించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ రోజు అమలు చేయవలసిన ఎన్నికల ప్రవర్తన నియమావళి, భద్రత చర్యలు, రవాణా, కమ్యూనికేషన్, త్రాగునీరు, విద్యుత్ ఇతర ప్రాథమిక సదుపాయాల లభ్యతను ముందుగానే పరిశీలించుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం నియమాలకు లోబడి నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించే విధంగా అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, విధులలో సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారులకిచ్చిన హామీలు ఏమైనట్లు

### నిర్మల్ జిల్లా కేంద్రంలో ఘనంగా దీక్ష దివస్

**నిర్మల్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకూ టిఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని బీఆర్ఎస్ జిల్లా నేతలు రామ్ కిషన్ రెడ్డి, జాన్సన్ నాయక్, రమాదేవిలు అన్నారు. శనివారం నిర్మల్ జిల్లా కేంద్రంలో దీక్షా దివస్ నిర్వహించారు. కొండాపూర్ బీఆర్ఎస్ భవనంలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం నిర్వహించి తెలంగాణ కోసం కొట్లాడిన కేసీఆర్ దీక్షా దివస్ ప్రాధాన్యత ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పుస్తకాలను ఆవిష్కరించారు పార్టీలో చేరిన వారికి కండువాలు వేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు శ్యాంసుందర్, విలాస్ రావు కిరణ్, సుభాష్ రావు రెడ్డి పట్టణ అధ్యక్షులు మార్గొండ రాము పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## నామినేషన్లకు ఏర్పాట్లు పూర్తి



**ముథోల్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**
కుంటాల మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలో ఆదివారం నుంచి గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల దాఖలకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఎంపీఓ రహీం తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు ఎన్నికల సామాగ్రి సిద్ధం చేసి నామినేషన్ దాఖల్లో విధులు నిర్వహించే అధికారులు ఎన్నికల నిబంధనలకు లోబడి పని చేయాలని సూచించారు. అంతకుముందు మండలంలోని వివిధ గ్రామాల్లో నామినేషన్ కేంద్రాలను పరిశీలించి అక్కడ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి కార్యాలయం అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు



**కాసిపేట, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కాంగ్రెస్ పార్టీ చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. లంబాడి తండా (డీ) గ్రామ పంచాయతీకి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాజు, గ్రామ ప్రధాన కార్యదర్శి బిలావత్ తిరుపతి నాయక్, మాజీ సర్పంచ్ అజ్మీరా తిరుపతి నాయక్‌ను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ అజ్మీరా రాజేష్, భూక్య తిరుపతి నాయక్, బానోత్ సకృ నాయక్, తావు, గంగారాం, తిరుపతి, శంకర్, భూక్య తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మాన్నాకపూర్ సర్పంచ్, వార్డు సభ్యుల ఏకగ్రీవ ఎన్నిక

**నార్నూర్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**
స్థానిక పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం మాన్నాకపూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్, 8 మంది వార్డు సభ్యులను గ్రామస్థులు ఏకగ్రీవ ఎన్నికకు తీర్మానం చేశారు. శనివారం నామినేషన్లకు చివరి రోజు కావడంతో వారంతా నామినేషన్ కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థి తోడసం రేణుకా, వార్డ్ సభ్యుల స్థానాలకు ఒక్కొక్కరు మాత్రమే నామినేషన్లు దాఖలు చేశారు. సింగిల్ నామినేషన్ దాఖలు కావడంతో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లు వేసిన అభ్యర్థులకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఇంకా అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తో



డసం నాగరావ్, మేస్రం రూప్ దేవ్ పటేల్, మెస్రం మోతీరామ్ పటేల్, రాథోడ్ దిగంబర్ నాయక్, కోట్నాక్ నానాజీ, కోట్నాక్ నాగోరావ్, ఆత్రం భీంరావ్, కోట్నాక్ పవన్ కుమార్, రాథోడ్ ప్రదీప్, కరీం ఖాన్, కేశవ్, సోము పాల్గొన్నారు.

## కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ వచ్చింది



**మళ్లీ అధికారంలోకి వచ్చేంది బీఆర్ఎస్ ప్రభుత్వమే**
**మాజీ మంత్రి జోగురామన్న..**
**ఆదిలాబాద్‌లో ఘనంగా దీక్షా దివస్**

**ఆదిలాబాద్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**
తెలంగాణను సాధించడం కోసం కేసీఆర్ ప్రాణాలకు తెగించి కొట్లడటంతోనే ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న అన్నారు. దీక్షా దివస్‌ను పురస్కరించుకుని ఆదిలాబాద్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉద్యమ కాలం నాటి చాయా చిత్రాల ప్రదర్శనను వీక్షించి ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. జై తెలంగాణ, జై కేసీఆర్ నినాదాలతో కార్యాలయ ప్రాంగణం మారుమోగింది. అంతకుముందు లక్ష్మీపూర్, రామాయి గ్రామస్తులు, ధోబి కాలనీకి చెందిన పలువురు పార్టీలో చేరగా.. వారికి గులాబి కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. ఈ మేరకు మాజీమంత్రి జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. చరిత్రలో నిలిచిపోయేలా దీక్షను చేపట్టి తెలంగాణను సాధించిన కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. పదేళ్ళ పాలనలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగినట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలు, గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, రాష్ట్ర సాధనలో బీఆర్ఎస్ పాత్రను ప్రజల ముందుంచాలని పేర్కొన్నారు. కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తితో ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని, గ్రామగ్రామాన ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ చైతన్యపరచాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు మనోహర్, యూనుస్ అక్బని, తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ముసాయిదా విత్తన చట్టంపై అభిప్రాయ సేకరణ

### మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య

**మంచిర్యాల, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**
కేంద్ర ప్రభుత్వం పాత విత్తన చట్టం – 1966 ను మార్చి నూతన విత్తన చట్టం – 2025 తీసుకురావాలనే ఆలోచనతో ప్రతిపాదించిన ముసాయిదాపై అందరి భాగస్వామ్యంతో అభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో నిర్వహించిన ముసాయిదా విత్తన చట్టంపై అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మహేష్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన విత్తన చట్టం 2025 ముసాయిదాపై అందరి భాగస్వామ్యంతో అభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని సహాయ వ్యవసాయ సంచాలకులు, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆదర్శ రైతులు, సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులు, విత్తన డీలర్లు, ఎఫ్.పి.ఓ. సభ్యులకు అవగాహన కల్పించి, అభిప్రాయ సేకరణ వివరాలను ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



# గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి



**నిర్మల్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలోని ఉపాధ్యాయుల ఉద్యోగులకు సంబంధించి పుట్టగొడుగుల అనేక చిన్నచితిక సంఘాలు పుట్టుకొస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ, సింగరేణి సంస్థలకు నిర్వహించే గుర్తింపు ఎన్నికల లాగానే ఉపాధ్యాయులలో కూడా గుర్తింపు సంఘాల ఎన్నికల్లో నిర్వహించాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్య రాజేష్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ముఖ్య కార్యవర్గ సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో అన్ని సంఘాలు విఫలం అయ్యాయని ప్రధానంగా పెద్ద సంఘాలు అని చెప్పుకునే కొన్ని సంఘాలు తొత్తు సంఘాలుగా మారాయని సగటు ఉపాధ్యాయుని సమస్యలు తీరక సతమతమవుతున్నా డని అందుకే రాష్ట్రంలోని ప్రతి సంఘ సభ్యుడు కూడా సంఘనికి గుర్తింపు సంఘ ఎన్నికలు నిర్వహించాలని ఉద్దేశంతో ఉన్నానని ఈ సందర్భంగా గుర్తు చేయడమైనది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయ వర్గాల్లో గుర్తింపు సంఘ ఎన్నికలు నిర్వహించాలి అదేవిధంగా పెండింగ్ సమస్యలైనా పిఆర్సి, హెల్త్ కార్డు హెల్త్ ట్రస్టు, ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కుతో పాటు పెండింగ్‌లో ఉన్న టీఎస్ జీఎల్ఐ జిపిఎఫ్ బకాయిలతో పాటు రిటైర్మెంట్ అయిన ప్రతి ఉపాధ్యాయుని బకాయిలు కూడా చెల్లించి, ఖాతాలను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, వెంకట రాజాం పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణకు కార్డెన్ సెర్చ్

**ముథోల్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**

కుంటాల ప్రమాదాల నియంత్రించేందుకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని బైంసా గ్రామీణ సీఐ ఎం నైలు అన్నారు. శనివారం రోజు కుంటాల మండలంలోని విట్టాపూర్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాలు నియంత్రించేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. పిల్లలకు వాహనాలు ఇచ్చి వారి జీవితాలను నాశనం చేయవద్దని నిర్బంధ తనిఖీలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. ఓ మైనర్ యువకులకు ద్విచక్రమానాలు ఇచ్చి అతివేగంతో వెళ్లడం మూలంగా ప్రమాదాల నియంత్రణ జరిగే అవకాశం ఉంటుందని కుటుంబం వీధిన పడుతుందని యువకుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ వాహన పత్రాలు తప్పనిసరిగా దగ్గర పెట్టుకోవాలని సీజ్ చేశారు. 41 ద్విచక్ర వాహనాలు ఒక ఆటో అనుమతి పత్రాలు లేకపోవడంతో సీజ్ చేశారు అంతేకాకుండా సైబర్ నేరస్తులు సైతం వీడియో కాల్ చేసి కొందరు వ్యక్తులు మీయొక్క పిల్లలు కిడ్నాప్ అయ్యారని అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మాయమాటలు చెప్తారని వారంటి అలాంటి వారి పట్ల జాగ్రత్త వహించాలని అనుమానాస్పద వ్యక్తులు వీడియో కాల్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయకూడదని వాటివల్ల మోసపోయే అవకాశం ఉంటుందని తెలిపారు. ఏదైనా అనుమానస్పద వ్యక్తులు కనబడితే 100 డయల్ కు ఫోన్ చేయాలని సిఐ సూచించారు. ఈ కార్యక్రమంలో కుంటాల కుబీర్ ఎస్సైలు సి అశోక్ రెడ్డి ఏఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలోనే సురక్షిత ప్రసవం

**ఆదిలాబాద్ నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఆసుపత్రిలోనే సురక్షిత ప్రసవం జరుగుతుందని అడిషనల్ జిల్లా వైద్యాధికారిని సాధన అన్నారు. రూరల్ మండలంలోని లోహార గ్రామంలో వైద్య బృందం శనివారం పర్యటించారు. గ్రామంలోని గర్భిణీ మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. రోజువారి ఆహారంలో పౌష్టికాహారం ఉండేలా చూసుకోవాలని కోరారు. డాక్టర్ సర్ఫరాజ్, హెల్త్ సూపర్వైజర్ సుభాష్ తదితరులున్నారు.

## శ్రీ చైతన్యలో గ్రాండ్ పేరెంట్స్ డే

**మంచిర్యాల, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**

సామాజిక వారోత్సవాలలో భాగంగా మంచిర్యాలలోని శ్రీ చైతన్య పాఠశాల లక్ష్మీనగర్ బ్రాంచ్‌లో శనివారం గ్రాండ్ పేరెంట్స్ డేను ఘనంగా జరుపుకున్నారు. గ్రాండ్ పేరెంట్స్ తో పాఠశాల యాజమాన్యం ఆటలు ఆడించారు. నేటి సమాజంలో అమ్మమ్మ, తాతల ప్రాముఖ్యతని గ్రాండ్ పేరెంట్స్ వారి మాటల్లో చెప్పుకుంటూ మురిసిపోయారు. విద్యార్థులందరూ సంబంధాల ప్రాముఖ్యతను తెలుసుకోవాలని, పిల్లలు మెరుగైన జీవితం కోసం వారి గ్రాండ్ పేరెంట్స్ తో జీవితాన్ని గడపాలని ప్రిన్సిపాల్ అయూబ్ అన్నారు. అనంతరం పోటీల్లో విజేతలకు ప్రిన్సిపాల్ అయూబ్, ఇంచార్జ్ అనగమత బహుమతులను అందజేశారు.



## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**వాంకిడి, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**

జర్నలిస్టుల సమస్యలతో ఆనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వాంకిడి మండల కేంద్రంలో జర్నలిస్టుల మహా ధర్నాకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రంలో బతుకులు మెరుగు పడతాయని తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కూడా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకపోవడం సిగ్గుచేటు అన్నారు. అక్రెడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయాలని, ఆరోగ్య భీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని డిమాండ్



చేశారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 3 తేదీన హైదరాబాద్‌లో మహా ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సురేష్ చారి, రాధాకృష్ణ చారి, సినియర్ పాత్రికేయులు సునీల్, రవీంద్ర చారి, విభుతి శివశంకర్ పాల్గొన్నారు.

## మంచిర్యాలలో కోర్టు ఎదుట పార్క్ చేసిన బైక్ చోరీ

**మంచిర్యాల :** మంచిర్యాల పట్టణంలో కోర్టు ముందర పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనం చోరీకి గురైనట్లు పట్టణ ఎస్సై మజారుద్దీన్ శనివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 15వ తేదీన ముత్యం కమలాకర్ (సింగరేణి కార్మికుడు) కోర్టు పని నిమిత్తం హాజరై కోర్టు ముందు భాగంలో తన ద్విచక్ర వాహనం పార్కింగ్ చేసి మధ్యాహ్నం 2.30 గంటలకు తిరిగి పరిశీలించగా కనిపించలేదన్నారు. వాహనం కోసం పలు చోట్ల వెతికినా దొరకకపోవడంతో శనివారం తన వాహనాన్ని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామన్నారు.

## మారుమూల గ్రామాలకు అభివృద్ధికి కృషి



**ఆదిలాబాద్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**

అటవీ శాఖ అధికారుల ఇబ్బందులను తొలగించి మారుమూల ఏజెన్సీ ప్రాంతాల గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు కల్పించేందుకు తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శనివారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని తిప్ప, అల్లికోరి, బోరజ్ మండలం రాంపూర్ గ్రామాలకు చెందిన తాజా మాజీ సర్పంచ్‌తో పాటు పలువురు బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కండువాలను కప్పి పార్టీ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో ప్రజలు ఆశీర్వదించి బిజెపి ఎంపీ, ఎమ్మెల్యేలను గెలిపించిన విధంగానే రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సైతం బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అదేవిధంగా ఏకగ్రీవంగా ఎన్నికైన బీజేపీ పంచాయితీలకు రూ. 25 లక్షలు అందజేసేందుకు తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని గ్రామాల్లో రోడ్డు సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## వడ్యాల్ తండా గ్రామ సర్పంచ్ కోసం ఏకగ్రీవ తీర్మానం

**లక్ష్మణచాంద, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలంలోని వడ్యాల్ తండా గ్రామ సర్పంచ్ కోసం గ్రామస్థులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. గ్రామానికి చెందిన మలావత్ రాజేషను సర్పంచ్‌గా ఎన్నుకోనున్నట్లు వారు తెలిపారు. దీనిలో భాగంగా శనివారం గ్రామం నుంచి రాజేష్ ఒక్కరే నామపత్రం దాఖలు చేశారు. గత ఎన్నికల్లో కూడా తొలిసారి గ్రామ పంచాయతీగా ఏర్పడిన ఈ గ్రామంలో ఏకగ్రీవ తీర్మానం చేసి సర్పంచ్‌ను ఎన్నుకున్నారు.

## సర్పంచ్‌గా జంగు ఏకగ్రీవం

**ఆదిలాబాద్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**

గాదిగూడ మండలంలోని రంగాపూర్ గ్రామస్థులు శనివారం పంచాయతీ ఎన్నికల్లో భాగంగా సర్పంచ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ నిర్ణయించారు. రాంపూర్ గ్రామ పంచాయతీకి నూతన సర్పంచిగా, 8 మంది వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. తీర్మాన పత్రాన్ని ఎంపీడీఓకు సమర్పించారు.

## బదిలీ అయిన అదనపు ఎస్పీకి ఘన సన్మానం



**ముథోల్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**

బైంసా పట్టణం నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు అదనపు ఎస్పీగా బదిలీ అయిన అవినాష్ కుమార్‌కు శనివారం బాసరలో ఘనంగా సన్మానించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ముథోల్ సీఐ మల్లేశ్, బాసర సీఐ సాయికుమార్ కలిసి అదనపు ఎస్పీ అవినాష్ కుమార్‌ను సన్మానించి, సరస్వతి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. అంతకు ముందు ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బైంసాలో సేవలు అందించడం ఆనందంగా ఉందని, అక్కడి సిబ్బంది నుంచి ఎల్లప్పుడూ మంచి సహకారం లభించిందని అవినాష్ కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో అంజనీ దేవి, ఆలయ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

# కేసీఆర్ లేకపోతే తెలంగాణ లేదు

- పోరాటాలకు మారుపేరు కేసీఆర్
- బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్
- ఎమ్మెల్యే కోవ లక్ష్మి అధ్యక్షతన దీక్ష దివాస్
- హాజరైన మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



**ఆసిఫాబాద్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)** పోరాటాలకు మారుపేరు కేసీఆర్ అని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అన్నారు. దీక్షా దివాస్ సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో స్థానిక ఎమ్మెల్యే కోవ లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ఎస్పి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరిత చర్యలు తీసుకుంటోందన్నారు. రైతు, కూలి, నిరుపేద, విద్యార్థి భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని తెలిపారు. బీఆర్ఎస్ ఎప్పుడూ ప్రజల కోసం నిలబడిందని , ఇక ముందు మరింత ఉగ్రరూపంలో పోరాటం చేస్తుందన్నారు. ప్రజా సంక్షేమ పథకాల్ని బలహీనపరిచే విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

**కేసిఆర్ హయాంలోనే అభివృద్ధి : కోవ లక్ష్మి**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కెసిఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోతాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభివృద్ధి, గిరిజన సంక్షేమం, బడుగు బలహీన వర్గాల పురోగతికి అవరోధాలు సృష్టిస్తోంది అన్నారు. ప్రత్యేకంగా గిరిజన ప్రాంతాల్లో ప్రజలు కష్టాల్లో ఉన్నారని ఆమె మండిపడ్డారు.

**ప్రజల కోసం పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే : కోనప్ప**

తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసేది బిఆర్ఎస్ పార్టీ మాత్రమే అన్నారు. తెలంగాణను వెనక్కు లాగే నిర్ణయాలతో కేంద్రం ముందుకు పోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందన్నారు. ప్రజలకు అండగా నిలిచేది, వారి సమస్యల్ని తీర్చేది బీఆర్ఎస్ ఒక్కటే అన్నారు. కార్మికులు, వ్యవసాయ కూలీలు, చిన్న వ్యాపారులు ఎదుర్కొంటున్న కష్టాలపై ప్రభుత్వాలు స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సరస్వతి, బీఆర్ఎస్ నాయకులు శంకరమ్మ, గంధం శ్రీనివాస్, ని సార్ ,హైమద్ ,రవీందర్, శ్రీధర్ రెడ్డి, కొంగ సత్యనారాయణ, శ్యామ్ రావు, బుర్సా పోచయ్య , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలపై హింసకు వ్యతిరేకంగా ఉద్యమించండి

**బజార్‌హత్నూర్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)** మహిళల మీద జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా ప్రజలు, మహిళా సంఘాలు పోరాడాలని సఖి కేంద్రం నిర్వాహకురాలు లావణ్య అన్నారు. శనివారం మండలంలోని పిప్రీ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడీ కార్యకర్తలకు అంతర్జాతీయ మహిళలపై హింసకు వ్యతిరేకంగా ప్రచారోద్యమంలో భాగంగా సఖి కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు బాలికలపై హింసను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు ముందుండాలని, ఆత్మన్యూనత భావాలకు, ఎలాంటి ప్రలోభాలకులోనూ కాకూడదని సూచించారు. మహిళల, బాలికల సంబంధించిన చట్టాలు గృహ హింస, పోక్సో, బాల్యవివాహాల నిరోధక చట్టం, పని స్థలంలో వేధింపులు ఆర్థిక హింసల పై, సోషల్ మీడియా, చాట్ యాప్స్, తప్పుడు ఫోటోలు సృష్టించడం వ్యక్తిగత సమాచారాన్ని బయట పెట్టడం లాంటి వేధింపులు జరిగినట్లయితే ధైర్యంగా చర్యలు తీసుకోవడానికి ముందుండాలని తెలిపారు. లైంగికంగా హింసించబడటం గాని, అత్యాచారానికి గురికావడం, బాల్యవివాహాలు చేయడంవల్ల గాని, పని ప్రదేశాలలో లైంగిక వేధింపులు, అనే కరకాలుగా మహిళలు హింసకు గురవుతున్నారన్నారు. సఖీ కేంద్రం అందించే ఐదు రకాల సేవలు, హెల్ప్‌లైన్ నంబర్స్ 181,1098, 1930, 100 గురించి వివరించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైసర్ టీచర్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ వేణిలో రక్తదాన శిబిరం




**జన్నారం, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రంలోని శ్రీకృష్ణవేణి హైస్కూల్ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆక్సిస్ బ్యాంకు, ఫ్రీఛార్జ్ బ్యాంకు మేనేజర్ సురేష్ బ్యాంకు సిబందితో కలిసి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రతహీనత ఉన్నవారికి వ్యాధిగ్రస్తులకు సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి ఉన్నవారికి ఈ రక్తాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ కుమార్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌స్పైర్‌లో మెరిసిన విద్యార్థులు

**జన్నారం, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)** జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా నిర్వహించిన సైన్స్ సెమినార్‌లో ప్లాస్టిక్ వాడకం తగ్గించడం అనే అంశంలో కలమడుగు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని అభిజ్ఞ మొదటి స్థానంలో నిలిచింది. జిల్లా విద్యాధికారి యాదయ్య చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా జన్నారం మండల విద్యాధికారి విజయ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు రాజమౌళి విద్యార్థిని అబిజ్ఞను, గైడ్ టీచర్ ముల్కల్ల తిరుపతిని అభినందించారు.



## ప్రభుత్వ పాఠశాలల బలోపేతం దిశగా చర్యలు

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)** ప్రీ ప్రైమరీ పాఠశాలలను సమర్థవంతంగా నిర్వహించి ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యాలు కావాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ పాఠశాలలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ నుండి 29వ తేదీ వరకు 41 మంది ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లకు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 41 ప్రీ ప్రైమరీ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని, పాఠశాలలకు వచ్చే విద్యార్థులను అంగన్వాడి కేంద్రాల కంటే మెరుగ్గా విద్య అందుతుందనే కలిగించాలని తెలిపారు. ముఖ్యంగా 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల వరకు పిల్లలకు బ్రెయిన్ డెవలప్మెంట్ అధికంగా ఉంటుందని, చిన్న పిల్లలకు చక్కని ప్రేమ ఆప్యాయతలతో బోధించాలని, వారి అభిరుచిని తెలుసుకోవాలని తెలిపారు. వారితో పెయింటింగ్ వేయించాలని, పిల్లలకు సిలబస్ లోని అంశాలతో పాటు మంచి విలువలు నేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ అకడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## అట్టహాసంగా పీఎం శ్రీ జిల్లా స్థాయి ఆటల పోటీలు

**బెల్లంపల్లి, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సి ఓ ఈ పాఠశాలలో పీఎం శ్రీ జిల్లాస్థాయి ఆటల పోటీలు శనివారం అట్టహాసంగా జరిగాయి. పీఎం శ్రీ మంచిర్యాల జిల్లాస్థాయి ఆటల పోటీలను డీఈవో యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల(సెంట్రల్ అపెక్స్ పాఠశాల)లో పీఎం శ్రీ స్కూల్ జిల్లాస్థాయి ఆటల పోటీల్లో విద్యార్థులు విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలను తమ ప్రతిభ పాటవాలను పాట వాలను చూపించాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు దేహదారుధ్యానికి ఎంతగానో పని చేస్తే అన్నారు. ప్రిన్సిపాల్ ఆకిడి విజయసాగర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో మొదటి పిఎంశ్రీ జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు మంచిర్యాలలోని 25 పీఎం శ్రీ పాఠశాలలు పాల్గొన్నాయి. ఈ పోటీలలో 500 పైచిలుక విద్యార్థులు పాల్గొన్నారు. బెల్లంపల్లి ఎం ఈ ఓ పోచయ్య పీఎం శ్రీ మంచిర్యాల జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి, ఎస్ ఓ విజయలక్ష్మి, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ ఎండి యాకుబ్, తదితరులు పాల్గొన్నారు.

**ఆటల పోటీల్లో ఉత్సాహంగా..**

ఫుట్బాల్ వాలీబాల్ అథ్లెటిక్స్ విభాగంలో 100 మీటర్ రన్, షాట్ పుట్, లాంగ్ జంప్ అథ్లెటిక్స్‌లో బాల బాలికలకు ఉత్సాహంగా పాల్గొన్నారు. డిఈఓ యాదయ్య వాలీబాల్ రిబ్బన్ కట్ చేసి ఆటల పోటీలను ప్రారంభించారు. పిఎం శ్రీ జిల్లా స్థాయి ఫుట్బాల్ పోటీల్లో విజేతలుగా మొదటి స్థానంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినిలు నిలిచారు. ద్వితీయ స్థానాన్ని ఎంజెపి గుడిపేట్, వాలీబాల్‌లో ఎంజెపి లక్షిటిపేట్ మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది, రెండవ స్థానాన్ని మంచిరాల మోడల్ స్కూల్ కైవసం చేసుకుంది. ఈ పోటీలను మంచిర్యాల జిల్లా క్రీడా సమైక్య కార్యదర్శి ఎండి యాకుబ్, నిర్వాహకులు పిఈటిలు అల్లూరి వామన్, ముచ్చ కుర్తి రాజశేఖర్ నిర్వహించారు.

## సొంత పార్టీ నేతలపై శ్యాం న్యాక్ ఆరోపణలు మానుకోవాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)** శ్యాం నాయక్ ను ప్రజలు తిరస్కరించారని అది మరిచిపోయి నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నాడని తన నివాసం ఉంటున్న రాజంపేటలో సర్పంచ్ స్థానాన్ని గెలిపించుకుంటే సరిపోతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వసంతరావు సూచించారు. జిల్లా పార్టీ కార్యాలయం ఆవరణలో పార్టీ మండల అధ్యక్షుడు చరణ్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిసిసి సమక్షంలో శ్యాం నాయక్ విశ్వప్రసాద్‌పై మాట్లాడడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయం కావడంతో పార్టీని గెలిపించుకోవాల్సింది పోయి సొంత పార్టీ నాయకులపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. శ్యాం నాయక్ ఎంవిఐగా జిల్లా కేంద్రంలో పనిచేశారని జిల్లా వాసులకు ఆయన వసూళ్ళు తెలిసే ఓటు వేయలేదని దానికి మాజీ డిసిసిని బాధ్యుణ్ణి చేయడం సరైన విధానం కాదన్నారు. కాంగ్రెస్ నాయకుడు అనిల్ గౌడ్ తో పాటు ఆయన భార్యపై, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పై చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నట్లు తెలిపారు. డిసిసి సమక్షంలో ఇంతగా మాట్లాడుతున్నప్పటికీ ఆమె స్పందించకపోవడం ఆయనకు వత్తాసు పలుకుతున్నట్లు ఉందన్నారు. జిల్లాలో పార్టీ బలంగా ఉందని దానిని దీనికి నిదర్శనమే ఎంపీ ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ అన్నారు. నూతన డిసిసి ఇటువంటి వాటిని భవిష్యత్తులో జరగకుండా చూడాలని సూచించారు. గణేష్, శేషారావు, సరస్వతిని మాజీ డిసిసి మోసం చేశాడని శ్యాం నాయక్ చెప్పడం విడ్డూరంగా ఉందని సీనియర్ నేతలను కాదని లాబీయింగ్ చేసి టికెట్ తెచ్చుకోలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కార్యకర్తలు అంత విశ్వప్రసాద్‌తోటే ఉన్నారని ఆయనకు కార్పొరేషన్ పదవి ఇవ్వాలని రాష్ట్ర నాయకత్వాన్ని డిమాండ్ చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో జిల్లాలో అన్ని సర్పంచులు కైవసం చేసుకునేలా ప్రయత్నం చేస్తామన్నారు. ఎన్నికల సమావేశాల్లో ఎన్నికల్లో గెలుపు కోసం మాట్లాడాలి తప్ప సొంత నాయకులను విమర్శించకూడదని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సలీం, రవీందర్, సాయి, కలీం, జావిద్, మహేష్ గౌడ్ వివిధ మండలాలు నాయకులు పాల్గొన్నారు.





## డీసీసీ అధ్యక్షుడికి సన్మానం

**ఖానాపూర్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**
నూతన డీసీసీ అధ్యక్షులుగా ఎన్నికైన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటస్వామి, జిల్లా అధ్యక్షులు బత్తుల రంజిత్, బాధిత కుటుంబ సభ్యులు బోర శ్రీనివాస్, బోర శ్రీధర్, బోర గంగాధర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నిర్మల్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**
కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. ఎల్లప్పుడు అగ్ని మాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, అధికారులు సర్వరాజ్, రాజశ్రీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీ సీఈఓకు ఘనంగా వీడ్కోలు

**నిర్మల్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**
శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సీఈవో గోవింద్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ పొందడం సహజమని తెలిపారు. జెడ్పీ సీఈవోగా ఇస్లావత్ గోవింద్ చేసిన సేవలు మరువలేనివి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. నిత్యం అందుబాటులో ఉంటూ, తన కర్తవ్యాన్ని క్రమశిక్షణతో నిర్వర్తించారని అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం జీవితం మొత్తం కుటుంబ సభ్యులతో ఆయురారో గ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణలో పోలీసుల పాత్ర కీలకం

- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు
- మంచిర్యాల డీసీపీ ఎగ్గడి బాస్కర్




**బెల్లంపల్లి, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**
రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం పోలీసుల బాధ్యతని మంచిర్యాల డీసీపీ భాస్కర్ అన్నారు. శనివారం బెల్లంపల్లి ఏసీపీ ఎ. రవికుమార్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎన్నికల విధులు, ప్రవర్తన నియమావళి పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో నిర్వహించగా మంచిర్యాల డీసీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పాక్షపాతంగా, చట్టబద్ధంగా జరగేందుకు కృషి చేయాలి అన్నారు. ఎన్నికల నిర్వహణలో పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యంత బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల కాలంలో ఎన్నికల నియమ నిబంధనలను కచ్చితంగా పాటించడం, ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద తగిన భద్రతా బందోబస్తు ఏర్పాటు ఏర్పాటు చేయాలని సూచించారు. సున్నిత, అత్యంత సున్నిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి నిఘా పెంచాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, వస్తువులపై 24/7 జాగ్రత్త వహించాలన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలింగ్ కేంద్రాలకు రాకపోకలు ఏర్పాటు చేయాలన్నారు. మహిళా, వృద్ధుల, దివ్యాంగుల భద్రతపై ప్రత్యేక దృష్టి సాధించాలని వెల్లడించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే మద్యం, డబ్బు పంపిణీ, బహుమతుల పంపిణీని అరికట్టాలన్నారు. బెదిరింపులు, దాడులు, వంటి చట్ట వ్యతిరేక చర్యలను కంట్రోల్ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఇబ్బందులు కల్పించడం, విధులకు హాజరుకాకపోవడం, అలస్యంగా రావడం సరికాదన్నారు. చట్టాన్ని అమలు చేసే సంస్థగా పోలీసులు పూర్తిగా నిష్పాక్షికంగా పనిచేయాలన్నారు. అభ్యర్థుల ర్యాలీలు, ప్రచారాలు, మైకింగ్, ఫ్లెక్సీలు, సభలు, అన్ని కార్యక్రమాలు చట్ట పరిధిలో ఉండాలన్నారు. ప్రజా మార్గాల్లో ర్యాలీలకు ట్రాఫిక్ నియంత్రణ సమయంలో ప్రత్యర్థులకు కూడా సమాన అవకాశాలు కల్పించాలనీ తెలిపారు. ఆయుధాలు, లైసెన్స్ ఉన్న గన్‌ల కస్టడీకి సంబంధించి నిర్ణీత మార్గదర్శకాలను కఠినంగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి ఎ. రవికుమార్, బెల్లంపల్లి రూరల్ సిఐ సిహెచ్ హనోక్, తాండూరు సిఐ దేవయ్య, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన తొలి విడత నామినేషన్ల ప్రక్రియ



**ఆదిలాబాద్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో పంచాయతీ ఎన్నికల తొలి దశ నామినేషన్‌ల దాఖలు గడువు ముగియనుండడంతో అభ్యర్థులు తక్షణమే నామినేషన్లు దాఖలు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. తొలి విడత నామినేషన్‌ల స్వీకరణకు శనివారం చివరి రోజు కావడంతో, ప్రతి గ్రామంలో మైక్ అనౌన్స్‌మెంట్లు నిర్వహించి ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించారు. అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నామినేషన్ కేంద్రాల్లో అవసరమైన సహాయక సదుపాయాలు, మార్గదర్శక పత్రాలు, సమాచార బోర్డులు అందుబాటులో ఉంచాలని సూచించారు. సందేహాల నివృత్తి కోసం హెల్ప్‌డెస్కులను సిద్ధంగ ఉంచారు. అర్హత ఉన్న ప్రతి పౌరుడు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామ్యం అవుతూ, చివరి నిమిషం వరకు ఆలస్యం చేయకుండా వెంటనే నామినేషన్ దాఖలు చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఎన్నికల నిర్వహణను సమర్థవంతంగా, పారదర్శకంగా కొనసాగించేందుకు అన్ని సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలన్నారు.

# పంచాయతీ ఎన్నికల దృష్ట్యా ప్రజావాణి రద్దు

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా పరిధిలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమల్లో ఉన్న నేపథ్యంలో వచ్చే సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నంత వరకు ప్రజావాణి కార్యక్రమం చేపట్టబడదని, కోడ్ ముగిసిన వెంటనే ప్రజావాణిని తిరిగి యథావిధిగా పునఃప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.





## సర్పంచ్ ఎన్నికల్లో నిజాయితీ పరులను ఎన్నుకోండి

**నిర్మల్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**
సర్పంచ్ ఎన్నికల్లో నిజాయితీ పరులను ఎన్నుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించి ఆమ్ ఆద్మీ తరఫున సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి నిస్వార్థంగా సేవ చేయాలని ప్రజలకు హామీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినోద్ సాదిక్ సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

### ఊరంతా ఏకమై..
## మళ్లీ ఆయనకే సర్పంచ్‌గా పట్టం

**ఖానాపూర్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**



ఆ పల్లె మొదటిసారి గ్రామపంచాయతీగా ఏర్పడి ఆ గ్రామానికి సర్పంచ్‌గా ఎన్నికై గ్రామ అభివృద్ధి చేసిన ఆయనకే మళ్లీ సర్పంచి పదవి ఇవ్వాలని ఆ గ్రామస్తులు ఏకమై రెండోసారి ఆ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా అయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మేడంపల్లి గ్రామ పంచాయతీ, మండలంలోని సుర్జాపూర్ గ్రామపంచాయతీలో మేడంపల్లి గ్రామం అమ్లెట్ గ్రామంగా ఉంది. గత ప్రభుత్వం పల్లెలను గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయగా మేడంపల్లి నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు అయింది. కాగా ఆ గ్రామానికి మొదటి సర్పంచ్‌గా గుగ్లావత్ రాజేందర్ ఎన్నికయ్యారు. శనివారం సమావేశం ఏర్పాటు చేసి గ్రామ అభివృద్ధి చేసిన సర్పంచ్ గుగ్లావత్ రాజేందర్‌ను గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోవాలని ఆ గ్రామస్తులు అందరు కలిసి తీర్మానం చేశారు.

# అనారోగ్యంతో రైతు ఆత్మహత్య

**భీంపూర్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**
జాతీయ రహదారి పక్కనే ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం ఆదిలాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. భీంపూర్ మండలం నిపాని గ్రామానికి చెందిన ఇప్ప రామన్న నిన్న సాయంత్రం పనుల నిమిత్తం ఇంటి నుంచి బయలుదేరి వెళ్ళాడు. శనివారం రూరల్ మండలం చాందా (టి) గ్రామ సమీపంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న పొదల్లో పడి ఉన్న రైతును అటుగా పొలం పనులకు వెళ్తున్న స్థానిక రైతులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు హైవే అంబులెన్స్ సిబ్బంది వెంటనే రైతును జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే రైతు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనారోగ్య సమస్యల కారణంగా రైతు ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు పేర్కొన్నారు.



# ‘వారణాసి’ టైటిల్ వివాదం క్లియర్..



రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా రానున్న చిత్రం ‘వారణాసి’. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు దీనికోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించిన నాటి నుంచి సోషల్ మీడియాలో దీనిపై ఎన్నో వార్తలు ప్రచారమయ్యాయి. ఈ టైటిల్‌ను తెలుగులో గతంలోనే మరో నిర్మాణసంస్థ రిజిస్టర్ చేసుకున్నట్లు ప్రచారం జరిగింది. తాజాగా ఈ వివాదం క్లియర్ అయినట్లు తెలుస్తోంది. తెలుగులో మాత్రమే ఈ టైటిల్‌ను వేరే నిర్మాణసంస్థ రిజిస్టర్ చేసుకోవడంతో.. ఇక్కడ టైటిల్‌లో చిత్రబృందం ( చిన్న మార్పు చేయనున్నట్లు తెలుస్తోంది. పలు భాషల్లో విడుదల కానున్న ఈ సినిమా ‘రాజమౌళి వారణాసి’ పేరుతో తెలుగులో విడుదల చేయనున్నట్లు సమాచారం. మిగిలిన అన్ని భాషల్లో ‘వారణాసి’ పేరుతో దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.రాజమౌళి మహేశ్ బాబు కాంబినేషన్‌లో ఈ ప్రాజెక్ట్ ప్రకటించిన నాటినుంచే అందరిలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో రామాయణంలోని ఓ ఘట్టాన్ని చూపిస్తున్నానని, కొన్ని సన్నివేశాల్లో మహేశ్.. రాముడిగా కనిపిస్తారని రాజమౌళి ఇటీవల జరిగిన ఈ గ్లోబ్‌ట్రాటర్ ఈవెంట్‌లో ప్రకటించడంతో ఆ అంచనాలు రెట్టింపయ్యాయి. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో మహేశ్.. రుద్ర పాత్రలో నటిస్తున్నారు. విలన్ పాత్ర కుంభగా పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్నారు. ప్రియాంకా చోప్రా..మందాకినిగా సందడి చేయనున్నారు. 2027 వేసవి లో సినిమాని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# బేబమ్మ బ్లాక్ బస్టర్ కొట్టేనా?

`కస్టడీ`తో కృతిశెట్టి అలియాస్ బేబమ్మ కోలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. కానీ ఈ సినిమా అమ్మడికి నిరాశనే మిగిల్చింది. ఆమెతో పాటు, నాగ చైతన్యకు `కస్టడీ` కలసి రాలేదు. తెలుగు, తమిళ్ లో రూపొందిన సినిమా రొటీన్ థ్రిల్లర్ చిత్రంగా బాక్సాఫీస్ వద్ద తేలిపోయింది. అప్పటికే కృతిశెట్టి తెలుగు సినిమాలతో ఫ్లాప్ లు ఎదుర్కొ టుంది. `కస్టడీ`తో హిట్ అందుకుంటే? అక్కడైనా స్థిరపడొచ్చు అన్న ఆలోచనలో ఉంది. కానీ పరాజయం ఆలోచనలో పడేసింది. దీంతో మలయాళంలో ఎంట్రీ ఇచ్చింది. అక్కడ మాత్రం `ఏఆర్ ఎమ్` తో గత ఏడాది మంచి విజయాన్నే అందుకుంది. కానీ అమ్మడు ఇంకా అక్కడ సెకెండ్ ప్రాజెక్ట్ కి సైన్ చేయలేదు. మరి కొత్త ఏడాదైనా మాలీవుడ్ నుంచి గుడ్ న్యూస్ చెబుతుందేమో చూడాలి. ఆ సంగతి పక్కన బెడితే అమ్మడు తాజాగా రెండు తమిళ సినిమాలతో ప్రేక్షకుల ముం దుకు రావడానికి రెడీ అవుతుంది. అవి రెండు ఒకే నెలలో విడుదల కావడం విశేషం. ఇంతకీ ఏంటా ప్రాజెక్ట్ లు అంటే వివరాల్లోకి వెళ్లాల్సిందే. కార్తీ హీరోగా నలన్ కుమార్ స్వామి దర్శకత్వంలో `వా వాతయార్` తెరకెక్కిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం తెలుగులో `అన్నగారు వస్తున్నారు` టైటిల్ లో అనువాదమైంది. ఇందులో హీరోయిన్ గా కృతి శెట్టి నటించింది.ఈ చిత్రం అన్ని పనులు పూర్తి చేసుకుని డిసెంబర్ 5న చిత్రం రిలీజ్ కానుంది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. కార్తీ నుంచి మరో పక్కా ఎంటర్ టైనర్ ఖాయమనే పాజిటాక్ మొదలైంది. అలాగే కోలీవుడ్ యువ సంచలనం ప్రదీప్ రంగనాథ్ కి జోడీగా `లవ్ ఇన్సురెన్స్ కంపెనీ` లోనూ కృతిశెట్టి నే హీరోయిన్ గా నటించింది. విగ్నేశ్ శివన్ దర్శకత్వం వహించిన సినిమా ఇప్పటికే రిలీజ్ అవ్వాలి. కానీ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం కారణంగా వీలు పడలేదు. ఎట్టకేలకు అన్ని పనులు పూర్తి చేసుకుని డిసెంబర్ 18న ఈచిత్రం రిలీజ్ అవుతుంది. తెలుగులోనూ ఈ సినిమా పెద్ద ఎత్తున రిలీజ్ అవుతుంది. టాలీవుడ్ యువతలో ప్రదీప్ కి మంచి క్రేజ్ ఉంది. ఈ నేప థ్యంలో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. సినిమాలో నయనతార కూడా గెస్ట్ రోల్ పోషించడంతో? మరింత హైప్ క్రియేట్ అవుతుంది. ఇలా రెండు తమిళ సినిమాలతో కృతి శెట్టి ఒకే నెలలో ప్రేక్షకుల ముందు కొస్తుంది. ఇంత వరకూ అమ్మడి కెరీర్ లో ఇలాంటి రిలీజ్ సన్నివేశం చోటు చేసుకోలేదు. దీంతో కృతి ఎంతో ఎగ్జైట్ అవుతుంది. ఈ సినిమా ఫలితాలు కృతి శెట్టికి కీలకమే. ఇవి విజయం సాధిస్తే తమిళ్ లో బిజీ అవ్వడానికి అవకాశం ఉంటుంది. మరి కొత్త ఏడాదిలోకి అడుగు పెట్టే ముందు అమ్మడి సౌండింగ్ ఎలా ఉంటుందో చూడాలి.


# కీర్తికి సక్సెస్ దక్కేదెప్పుడు?





సౌత్ ఇండియన్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ ఈ మధ్య వరుస ఫ్లాపులను ఎదుర్కొంటుంది. గత కొన్నాళ్లుగా కీర్తి నుంచి వచ్చిన ఏ సినిమాలూ తెలుగులో పెద్దగా ఆడటం లేదు. రీసెంట్ గా కీర్తి నటించిన రివాల్వర్ రీటా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మంచి అంచనాలతో రిలీజైన రివాల్వర్ రీటా కూడా బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేక పోయింది.స్వయంగా కీర్తి సురేష్ ఈ చిత్ర ప్రమోషన్స్ లో పాల్గొని సినిమాను ప్రమోట్ చేసినప్పటికీ అది కూడా ఏ మాత్రం మెరుగైన ఫలితాన్ని ఇవ్వలేకపోయింది. ఇంకా చెప్పాలంటే చాలా మందికి అసలు ఆ సినిమా ఒకటి రిలీజైంది అని కూడా తెలియదు. దానికి తోడు సినిమాలో కంటెంట్ కూడా పెద్దగా క్లిక్ అవకపోవడంతో రివాల్వర్ రీటా మొదటి రోజే డిజాస్టర్ గా నిలిచింది.రివాల్వర్ రీటా రిజల్ట్ తో కీర్తి మరోసారి తన ఖాతాలో ఫ్లాపును వేసుకుంది. దీంతో కీర్తి తనకు సక్సెస్ ఎప్పుడెప్పుడొస్తుందా అని ఎదురుచూస్తోంది. మొన్నామధ్య కీర్తి తెలుగులో చేసిన ఉప్పు కప్పురంబు సినిమా కూడా డైరెక్ట్ గా ఓటీటీలో రిలీజవగా, అది కూడా అంచనాలను అందుకోలేకపోయింది. ఇక రఘుతాత మూవీ కూడా అంతే, సినిమా కూడా ఆడియన్స్ ను మెప్పించలేకపోయింది.కాగా కీర్తి భోళాశంకర్ తర్వాత తెలుగులో డైరెక్ట్ సినిమాలు చేసింది లేదు. పెళ్లి తర్వాత కాస్త గ్యాప్ తీసుకున్న కీర్తి సురేష్ ఇప్పుడా గ్యాప్ ను పూరించాలని వరుస సినిమాలను లైన్ లో పెట్టి అందులో భాగంగానే రివాల్వర్ రీటాను ఆడియన్స్ ముందుకు తీసుకొస్తే, అది కాస్తా ఫ్లాపుగా నిలిచింది. ప్రస్తుతం కీ ర్తి విజయ్ దేవరకొండ సరసన దిల్ రాజు బ్యానర్ లో ఓ సినిమాను చేస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ సినిమా అయినా కీర్తికి మంచి సక్సెస్ ను అందిస్తుందేమో చూడాలి.

# భారీ సెట్‌లో ‘పెద్ది’ ఫైట్..



మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్ లో చేస్తున్న అవైటెడ్ చిత్రం "పెద్ది" కోసం అందరికీ తెలిసిందే. భారీ అంచనాలు సెట్ చేసుకున్న ఈ సినిమా నుంచి వచ్చిన మొదటి సాంగ్ ఆల్రెడీ మ్యూజిక్ ఛార్ట్స్ ను రూల్ చేస్తుంది. ఇక ఈ సినిమా ఇప్పుడు భారీ సెట్ లో ఫైట్ సీక్వెన్స్ కోసం సిద్ధం అయ్యినట్టు తెలుస్తుంది.మేకర్స్ ఓ గ్రాండ్ సెట్ ని వేయగా అందులో రామ్ చరణ్ పై ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్ ని తెరకెక్కిస్తున్నారట. మరి ఈ ఎపిసోడ్ ని బాలీవుడ్ స్టంట్ మాస్టర్ షామ్ కౌశల్ (దంగల్ ఫేమ్) సారథ్యంలో తెరకెక్కిస్తుండగా ఈ ఫైట్ లో ఓ సర్ప్రైజ్ కూడా ఉందట. అదేంటంటే ఇది కేవలం రామ్ చరణ్ పై మాత్రమే కాదట.ఈ ఎపిసోడ్ లో కన్నడ స్టార్ నటుడు శివరాజ్ కుమార్ కూడా ఉన్నారని సమాచారం. సో ఫ్యాన్స్ కి ఈ ఎపిసోడ్ మాత్రం థియేటర్స్ లో ఫీస్ట్ గా నిలవబోతుంది అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి రెహమాన్ సంగీతం అందించగా వృద్ధి సినిమాస్ నిర్మాణం వహిస్తున్నారు. అలాగే వచ్చే ఏడాది మార్చ్ 27న పాన్ ఇండియా లెవెల్లో ఈ సినిమా రిలీజ్ కాబోతుంది.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి



- మధ్యాహ్న భోజనం, పారిశుధ్య సిబ్బందిని తొలగించండి
- నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు
- ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలి
- కౌటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్, విద్యాధికారి దీపక్ తివారి

**కౌటాల, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, విధులలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా విద్యాధికారి దీపక్ తివారి తెలిపారు. శనివారం జిల్లాలోని కౌటాల మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి సందర్శించి మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, ఇతర సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల మధ్యాహ్న భోజనం సిబ్బందిని, పారిశుద్ధ్య సిబ్బందిని తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, విద్యార్థుల క్రీడా అవసరాల కొరకు తగు ఏర్పాట్లు చేయాలని, పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం, నీటి అవసరాలకు పాఠశాల చేతిపంపు మరమ్మత్తు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ నెల 28వ తేదీన విధులు నిర్వహించిన ఉపాధ్యాయుల నుండి విధినిర్వహణలో అలసత్వానికి, సంఘటనకు కారణాలపై వివరణ తీసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. నారాయణ సింగ్‌ను సస్పెండ్ చేస్తూ కౌటాల మండల విద్యాధికారిని ఆరోపణలపై వివరణ కోరారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పాఠశాల తీరును నిర్ధారించుకోవాలని మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, విద్యాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రతిరోజు విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతను పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

కౌటాల జిల్లా పరిషత్ పాఠశాల

## ప్రధానోపాధ్యాయుడి సస్పెండ్

### సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీసిన వరంగల్ ఆర్జెడి సత్యనారాయణ

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.నారాయణ సింగ్‌ను సస్పెండ్ చేస్తూ వరంగల్ ఆర్జెడి సత్యనారాయణ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు పురుగుల అన్నం, నీళ్ల చారు తో విద్యార్థులు రోడ్డుపై ఆందోళన చేయడంతో, జిల్లా విద్యాధికారి దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా శనివారం విచారణ జరిపి నివేదిక అందించారు. దీంతో కౌటాల ప్రధానోపాధ్యాయుడు నారాయణ సింగ్ ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మధ్యాహ్న భోజనం నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.



బాసర అమ్మవారి సన్నిధిలో

## హైకోర్టు న్యాయమూర్తి

**ముథోల్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి మాధవి దేవి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న వారికి ఆలయాధికారులు, అర్చకులు మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక అక్షరాభ్యాస మండపంలో హైకోర్టు న్యాయమూర్తి మాధవి దేవిచే ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్, ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి అర్చకులు వేదపండితులు ప్రత్యేక కుంకుమార్చన జరిపించారు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆశీర్వచన మండపంలో హైకోర్టు న్యాయమూర్తి మాధవి దేవిని పట్టు వస్త్రాలతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. హైకోర్టు న్యాయమూర్తికి ఆలయ చరిత్ర విశిష్టతను ఆలయ అర్చకులు అధికారులు వివరించారు. కార్యక్రమంలో భైంసా మజిస్ట్రేట్ దేవేందర్ బాబు, ఆలయ ఈవో అంజనీదేవి, ముధోల్ సీఐ మల్లేష్, బాసర సీఐ సాయికుమార్, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

తాత్కాలికంగా

## ప్రజావాణి వాయిదా

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**

గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో వచ్చే సోమవారం కలెక్టరేట్‌లో జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నియమావళి కొనసాగుతున్నంత వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడదని, కోడ్ ముగిసిన వెంటనే ప్రజావాణిని తిరిగి యథావిధిగా ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాల్సిందిగా ఆమె ఆ ప్రకటనలో సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి

- 61మంది అభ్యర్థులు సర్పంచ్‌గా గెలిచి తీరుతారు
- మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు

**లక్షెట్టిపేట, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**

సర్పంచ్ ఎన్నికల్లో లక్షెట్టిపేట, దండేపల్లి, హాజీపూర్ మూడు మండలాల నుంచిప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న 61మంది అభ్యర్థులు సర్పంచ్‌గా గెలిచి తీరుతారని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్‌రావు అన్నారు. శనివారం లక్షెట్టిపేట పట్టణంలోని విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రజలకు తెలుపుతూ ప్రచారం నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే గిట్టని బీఆర్ఎస్, బీజేపీలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని అవి ప్రజలు నమ్మరన్నారు. గ్యారంటీల అమ లు విషయంలో ప్రతిపక్ష పార్టీ నాయకులు ముందుకు వస్తే తానొక్కడినే సమాధానం చెబుతానని సవాల్ విసిరారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి రాని నిధులు మన మంచిర్యాలకు తెచ్చానన్న విషయం ఆరెండు పార్టీలకు తప్ప ప్రతీ ఒక్కరికీ తెలుసన్నారు. కేసీ ఆర్‌లాగా తొడ కోసుకుంటే మెడ కోసుకుంటా అనే ఎమ్మెల్యేను కాదని రైతుల కోసం నియోజకవర్గ ప్రజల కోసం పని చేసే ఎమ్మెల్యేను అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వద్దన్న కూడా ఎన్నికల సమయంలో నా అభ్యర్థుల కోసం వాళ్ల గెలుపు కోసం ఆరోగ్యం ఎలాగున్నా రాక తప్పదని మొండి కేసి వచ్చానన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం ఎంత చెప్పిన వినక పోవడంతో వాళ్లు ఏర్పాటు చేసిన హెలి క్యాప్టర్‌లో వచ్చానని వాళ్లకు ధన్యవాదాలు తెలిపారు. తన ఆరోగ్యం కుదుటపడాలని కోరుకున్న వారికందరికీ చేతులు జోడించి నమస్కరిస్తున్నానని కంటతడి పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా మహిళ నాయకురాలు సురేఖ, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్‌చంద్, వైస్ చైర్మన్ ఆరిఫ్, ఆర్టీపీఎస్ అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, పార్టీ మండలాధ్యక్షుడు రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, డీసీసీ అధికార ప్రతినిధి పూర్ణచందర్‌రావు, ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నలిమెల రాజు పాల్గొన్నారు.



సింగరేణిలో కాంట్రాక్ట్

# ఉద్యోగులకు అద్భుత ప్రయోజనాలు

**మందమర్రి, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో శనివారం జరిగిన సింగరేణిలో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులతో ఎస్‌ఓటు జీఎం జి.ఎల్.ప్రసాద్, బెల్లంపల్లి ఏరియా ఎస్.ఓ.టు జీఎం కె.రాజమల్లు, గోదావరిఖని బ్రాంచ్ మేనేజర్ ఈ.ఎస్.ఐ కిరణ్ కుమార్ కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కాంట్రాక్టర్లను ఉద్దేశించి ఈ.కిరణ్ కుమార్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు అందించబడే ప్రయోజనాలను వివరించారు. వీటిలో ముఖ్యంగా అనారోగ్య ప్రయోజనం, బీమా బెనిఫిట్స్, ప్రసూతి ప్రయోజనం, వైద్య ప్రయోజనం, సూపర్ స్పెషాలిటీ ట్రీట్మెంట్ ప్రయోజనం, లైఫ్ టైం పెన్షన్ ప్రయోజనాల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ రామకృష్ణాపూర్ అక్బర్ అలీ, డీజీఎం పర్సనల్ అశోక్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, సీనియర్ పీఓ సందీప్, సీనియర్ పీఓ శంకర్, రామ్ నరేష్ అన్ని గనుల సంక్షేమ అధికారులు, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు సుదర్శన్, రమణ, లింగయ్య పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఎన్నికల్లో బలిపశువును చేశారు

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ శ్యాం నాయక్

**ఆసిఫాబాద్, నవంబర్ 29 (ప్రభాత సమాచారం)**

ఎమ్మెల్యే ఎన్నికల్లో తనతో పాటు గణేష్ రాథోడ్, సరస్వతి, శేశిరావులను బలిపశువును చేశారని మాజీ డీసీసీ అధ్యక్షుడిని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ శ్యాం నాయక్ మళ్లీ హాట్ కామెంట్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శనివారం కెరమెరి మండలంలో డీసీసీ అధ్యక్షురాలు సుగుణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కామెంట్ చేశారు. పార్టీ జెండా మోసి..! పార్టీ కోసం పనిచేసిన సీనియర్ నాయకులు. కార్యకర్తలను నామినేట్ పదవులు ఇవ్వకుండా..! అతనికి వాస్తు పలికే వ్యక్తులకు కట్టబెట్టారని ఆరోపించారు. అతనిపై ఉన్న కేసులను ఎత్తివేసేందుకు బీఆర్ఎస్‌తో డీల్ చేసుకొని తనను ఎమ్మెల్యేగా ఓడించారని చెప్పుకొచ్చారు. అధిష్టానానికి వ్యతిరేకంగా పనిచేసే వారు పార్టీలో ఉండటం మంచిది కాదన్నారు.